VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 51

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 21 జూలై 2026

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం

- డాక్యుమెంట్ రైటర్లకు ఉపాధి మార్గాలు చూపిస్తాం
- దీపం-2.0 లబ్దిదారులకు నిర్ధారిత తేదీల్లో నగదు జమ
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు






**అమరావతి, కలంకౌంటర్ :** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారంటూ కొందరు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని... దీనిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు.

**సేవల సులభతరానికే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు..** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటీకరిస్తున్నారనే అంశం సమీక్షలో ప్రస్తావనకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రజలకు మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేసేలా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రం-RSఖలను ఏర్పాటు చేస్తున్నాం. ఇది ప్రైవేటీకరణ ఎంత మాత్రమూ కాదు. పాస్ పోర్టు సేవా కేంద్రాల తరహాలోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు పని చేస్తాయి. పాస్ పోర్టు సేవా కేంద్రాల పనితీరు ఏ విధంగా జరుగుతుందో... ఆ తర్వాత ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో వివరించండి. పాస్ పోర్టు సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చాక పాస్ పోర్టు ప్రాసెసింగ్ అనేది చాలా సులువైంది. ఇదే తరహాలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల పనితీరు ఉంటుంది. అయి తే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల విషయంలో కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల కలిగే లాభాలను వివరించాలి. అలాగే డాక్యుమెంట్ రైటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్ రైటర్ల ఉపాధికి ఇబ్బంది లేని విధంగా మార్గాలు చూపెడతాం. దీపం-2.0 పథక లబ్దిదారులకు ఇచ్చే సబ్సిడీని క్రమపద్ధతిలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్సిడీని నిర్ధారిత తేదీల్లో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలి. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ-ఆర్థిక శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలి. దీనికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించి అమలు చేయాలి"అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**లిటిగెంట్ పిటిషనర్లకు కౌన్సెలింగ్..** "లిటిగెంట్ పిటిషనర్లను ఏ విధంగా కట్టడి చేయాలి. ఎలాంటి ప్రజా ప్రయోజనం లేకుండా చేసే ఫిర్యాదు దారులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా 81 మంది లిటిగెంట్ పిటిషనర్లు ఉన్నట్టు గుర్తించాం. వీరు సరాసరి ఒక్కొక్కరు 246 పిటిషన్లు పెడుతున్నారు. వీరి వివరాలను జిల్లా కలెక్టర్లకు పంపించాలి. వారు పెట్టే అర్జీల్లో ప్రజా ప్రయోజనాలు ఉంటే వాటిని పరిశీలించాలి. ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేసే ఉద్దేశంతో పిటిషన్లు పెట్టే వారిని గుర్తించాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రాధాన్యతల వారీగా ఆర్థిక సమస్యలను పరిష్కరిద్దాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా ప్రస్తుతం 49 శాతం లోటు వర్షపాతం ఉంది. ఈ ప్రభావం నుంచి బయటపడేసే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ఈ మేరకు రైతుల్లో అవగాహన కల్పించాలి. డ్రై క్రాప్స్ వేసేలా రైతులను ప్రొత్సహించండి. ఇదే సమయంలో వీబీ జీ రామ్ జీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి. జలధార పనులకు వీబీ జీ రామ్ జీ పనుల్ని అనుసంధానం చేయాలి. ప్రజాభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పని విధానం మార్చుకోవాలి. పరిపాలనా విధానాలను మెరుగుపరుచుకోవాలి. సమస్యలు ఉత్పన్నమయ్యాక చర్యలు తీసుకోవడంతోపాటు... ముందుగానే ఏయే సమస్యలు వస్తాయనే విషయాన్ని అంచనా వేసి.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల సూచనతో మరో రెండు వారాలు క్షేత్ర స్థాయి పర్యటనలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దూరం

మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచే విధి నిర్వహణ



**మంగళగిరి,కలంకౌంటర్ :** ఇటీవల కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారిక కార్యక్రమాలకు అందుబాటులోకి రావాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లాలోని పెదపెంకి గ్రామం, రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ల సందర్శనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అయితే క్షేత్ర స్థాయి పర్యటనల సందర్భంగా జనసమూహం మధ్యకు వెళ్లిన సందర్భంలో శస్త్ర చికిత్స చేసిన భుజానికి ఏ మాత్రం అసౌకర్యం కలిగినా గాయం తిరగబెడుతుందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే మ-రోమారు సరిచేయడం కూడా క్లిష్టతరమవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఎడమ భుజానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. కనీసం మరో రెండు వారాల పాటు క్షేత్ర స్థాయి పర్యటనలకు దూరంగా ఉండాలని వైద్యులు ఉప ముఖ్యమంత్రి కి సూచించారు. వైద్యుల సలహా మేరకు క్షేత్ర స్థాయి పర్యటనల షెడ్యూలు మార్చాలని కార్యాలయ అధికారులకు సూచనలు చేశారు. అదే సమయంలో అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## 'తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్' నూతన వాహనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- సకల సౌకర్యాలతో త్వరలో అందుబాటులోకి 500 కొత్త వాహనాలు
- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం




**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం... గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా 'తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, తల్లి--శిశువులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు, వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు.

**అందుబాటులోకి 500 వాహనాలు..** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు, సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో బాధపడే గర్భిణులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఈ వాహనాలతో రవాణా సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక SUV/MUV వాహనాలను వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2.75 లక్షల మంది బాలింతలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు.

**రియల్ టైమ్ పర్యవేక్షణకు జీపీఎస్ వ్యవస్థ..** వాహనాల్లో తల్లీ--శిశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా సౌకర్యాలను కల్పించారు. వెనుక సీట్లలో సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి వాహనంలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణకు అవకాశం కల్పించారు. వాహనాల పరిశీలన సందర్భంగా అధికారులు కార్యక్రమం అమలు విధానం, వాహనాల నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా సేవల విస్తరణపై ముఖ్యమంత్రికి వివరించారు. వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీటి సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) అధికారులు పాల్గొన్నారు.

## దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం

-మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం



**మంగళగిరి,కలంకౌంటర్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.



# అభినందన సభ




**చీరాల,కలంకౌంటర్ :** చీరాల అవోపా ఆద్వర్యంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా నియమితులైన మారుటూరి రాఘవేంద్రరావు, ప్రధాన కార్యదర్శి గా నియమితులైన పవన్ కుమార్ ,నూతన కార్యవర్గమునకు అభినందన సభ నిర్వహించారు.

# "డా.పాదర్తి" ని ఘనంగా సత్కరించిన "తటవర్తి", "అమర"



**కావలి, కలంకౌంటర్ :** మండల ఆర్య వైశ్యసంఘం ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీత డా.పాదర్తి నాగరాజుని సత్కరించారు. నెల్లూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ గా డా.పాదర్తి నాగరాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, టీడీపీ నెల్లూరు జిల్లా అధికార ప్రతినిది తటవర్తి రమేష్, ఆర్య వైశ్య ప్రముఖులు,టీడీపీ నాయకులు అమ-ర వేద గిరి సుబ్బారాయుడు గుప్తా, సంఘం సభ్యులు ఓరుగంటి రామకృష్ణ, ఓరుగంటి సురేష్ ఓరుగంటి రవి, వేముల సునీల్, నందకిషోర్, చెన్నా కొండలరావు, జనసేన నాయకులు గాదంశెట్టి రవి,గాదంశెట్టిప్రసాద్,చలువాది సత్యం,వేమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో ప్రథమ స్థానం

## -మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ









**ఉయ్యూరు,కలంకౌంటర్ :** ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో సమష్టి కృషితో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం సంతోషంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో 50 వేలలోపు జనాభా గల మున్సిపాలిటీల విభాగంలో వుయ్యూరు మున్సిపాలిటీ ని వరించడానికి పారిశుద్ధ్యం విషయంలో తమ పాలకవర్గం సిబ్బంది చేసిన కృషి అని ఆయన తెలిపారు. ఈ అవార్డు మున్సిపాలిటీకి రావడానికి సహకరించిన సిబ్బంది , ప్రజాప్రతినిధులు , పట్టణ ప్రజల కు నాని ధన్యవాదాలు తెలిపారు. అందరి భాగస్వామ్యం వల్లే ఈ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. తమ పాలకవర్గంలో శానిటేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి చెత్త సేకరణ డ్రైన్ల నిర్వహణ తో పాటు ఉయ్యూరును సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామని నాని తెలిపారు.

# ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 396 ని రద్దు చేయాలి ...

● బంటుమిల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని డాక్యుమెంట్ రైటర్లు

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ప్రభుత్వం విడుదలచేసిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమ నిర్వహించాలని జివో నెంబర్ 396 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బంటుమిల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలోని దస్తావేజులేకర్లు సోమవారం పెన్డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పెన్డౌన్ కార్యక్రమం లో భాగంగా బంటుమిల్లి ఎస్ఆర్ఓ పరిధిలో దస్తావేజు లేఖలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అలాగే బంటుమిల్లి ఎస్ ఆర్ ఓ శేఖర్ రావు లకు వినతి పత్రాలు సమర్పించారు.

# విద్యా వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి నారా లోకేష్-- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్










**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది.ప్రకాశం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్-2026" కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్,మారిటైం బోర్డు చైర్మన్ దామాచర్ల సత్య తో కలసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సి డా"కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. 10వ తరగతి -2026, ఇంటర్మీడియట్-2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, పురస్కారాలతో సత్కరించారు. కొంతమంది విద్యార్థులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా మెమంటోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి డా"శ్రీకాంత్ మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని అన్నారు. టెన్త్ క్లాసులో అత్యధిక మార్కులు సాధించిన వారిని న్యూస్ పేపర్ లో మొదటి పేజీలో వేయించి ప్రభుత్వ పాఠశాలల, విద్యార్థుల గౌరవాన్ని పెంచారని అన్నారు. తల్లికి వందనం కూడా ఎంతమంది పిల్లలు ఉంటే కొంతమందికి మన కూటమి ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, రాష్టానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# కమిషనర్ కు సన్మానం





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చొరవతో మన మచిలీపట్నం నగరానికి ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నగరానికి అవార్డు ఇవ్వడం హర్షించదగిన విషయమని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీ పు కార్యక్రమం లో భాగంగా మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు గుడివాడలో జరిగిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదగా మచిలీపట్నం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కృషిచేసిన నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజును బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, స్వర్ణ వార్డు 45 సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ సైనికులు సోమ-ంవారం కమీషనర్ ఛాంబర్ లో కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 45 స్వర్ణ వార్డు స్వచ్ఛ సైనికులు, గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, బత్తిన అగస్తీశ్వరరావు, స్వర్ణ వార్డు 45 సచివాలయ సిబ్బంది, షేక్ అల్లాబక్షు, మాచవరపు మానస, మడమల సాయి కవిత, టం టం రమాదేవి, అశ్వధాటి రామాంజనేయులు, జన్ను కాళీ చరణ్, మేచర్ల పద్మ, మట్టా ప్రత్యూష, మద్దాల తేజస్వి, బట్రాజు రామశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆకర్షిస్తున్న క్రాఫ్ట్ బజార్







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన హస్తకళ కళాకారులు తయారుచేసిన పలు వస్తువులు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో విక్రయిస్తున్నారు. స్థానిక ప్రధాన రహదారిలోని లేడీస్ క్లబ్ ఆవం-ణలో క్రాఫ్ట్ బజార్లో ఈ హస్తకళ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహిస్తున్నారు. ఈ క్రాఫ్ట్ బజార్లో పలు రకాల హస్తకళ వస్తువులతో పాటు కొయ్య బొమ్మలు, గృహోపకరణలు, మహిళల అలంకార వస్తువులు, చేనేత వస్త్రాలు విక్రయిస్తున్నారు. సాధారణ మార్కెట్లో దొరకని పలు వస్తువులు ఇక్కడ లభిస్తుండడంతో ఎక్కువగా మహిళలు క్రాఫ్ట్ బజార్ సందర్శించేందుకు మక్కువ చూపుతున్నారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేకంగా తయారు చేసిన పలు రకాల కాటన్ వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 20వ తేదీన ప్రారంభమైన ఈ క్రాఫ్ట్ బజార్ మహిళల ఆదరణతో కొనసాగుతోంది. క్రాఫ్ట్ బజార్లో పలు రకాల వస్తువులను కొనుగోలు చేసి హస్తకళా కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. మరి కొద్ది రోజులే ఉండే క్రాఫ్ట్ బజార్లో వస్తువులను తిలకించడంతో పాటు కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన హస్తకళ వస్తువులను ఇక్కడ విక్రయిస్తుండడంతో పేద మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసేందుకు వీలు కలుగుతోంది.

# అర్జీలు స్వీకరించిన ఎస్పీ





**బాపట్ల,కలంకౌంటర్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు స్వీకరించిన ఎస్పీ బి ఉమా మహేశ్వర్.

# వారాహి అమ్మవారి శాకాంబరీ అలంకరణ



**వాసవి పెనుగొండ,కలంకౌంటర్ :** అఖిలభారత్ శ్రీ వాసవి పెనుగొండ టెంపుల్ ట్రస్ట్ (రి) వాసవి పెనుగొండ క్షేత్రం నందు వారాహి నవరాత్రులలో భాగంగా ఆరవ రోజు క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామీజీ ) లివారిచే శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక శాకాంబరి అలంకరణ. ప్రత్యేక పూజలులినిర్వహించారు.



# కన్నుల పండుగ గా వారాహి నవరాత్రోత్సవాలు

- శ్రీ రుద్ర హోమం
- శ్రీ గంగా పార్వతి సమేత నగరేశ్వర స్వామి కళ్యాణం
- ఆధ్యాత్మిక శోభ

















**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి నవరాత్ర మహోత్సవా లలో భాగంగా ఆరవ రోజు సోమవారం ఉదయం శ్రీ రుద్ర హోమం నిర్వహించారు. కన్నుల పండుగ గా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. వారాహి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పాలు తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి సాయంత్రం శ్రీ గంగా పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి కళ్యాణం జరిగింది. రాత్రి నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాద వినియోగం జరిగాయి. పొక్కునూరి హరనాథ శర్మ అవధాని బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ సభ్యులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్,సామా వెంకటలక్ష్మీ కాంతారావు, బైసాని హయగ్రీవ రావు, ఉడత్తు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com